# అభివృద్ధిని చూసి ఆదరించండి

- కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం



గాజులరామారం ఆక్సిజన్ పార్కువద్ద ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


నిజాంపేట్ మహిళలతో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్ రజితారవికాంత్

దుండిగల్, నవంబర్ 5 : అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటువేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ ప్రాణవాయువు ఆక్సీజన్ పార్కులో ఆదివారం ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ రావులశేషగిరిరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి సహకారంతో ఆక్సీజన్ పార్కును ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని సందర్శకులను కోరారు.

* ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మరోసారి గెలిపించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ) మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,ఎంఎన్‌సీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయప్రసాద్ ఓటర్లను కోరారు. కార్పొరేషన్ పరిధి, 9వ డివిజన్‌లోని శ్రీమిత్రనగర్ కాలనీ, కేపీఆర్ దివ్యప్రభాస్ ఎన్‌క్లేవ్, భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్ వద్ద వారు ప్రజా ఆశీర్వాద సభల్లో మాట్లాడారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, కార్పొరేటర్ పాపెట్ల రజిత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రవికాంత్, ఎన్ఎంసీ కోఆప్షన్ సభ్యుడు తలారి వీరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

*నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,3వ డివిజన్‌కు చెందిన శిల్పాలే అవుట్ కాలనీవాసులు ఆదివారం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డిని హిల్‌కౌంటీలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. తమ కాలనీవాసులంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని మద్దతు ప్రకటించారు. పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కాలనీవాసులు ఉమామహేశ్వర్‌రెడ్డి, అశోక్, సునీల్, నరేంద్ర, క్రిష్ణ,వెంకట్, సత్య, కుమార్, ఫిరోజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

*నిజాంపేట్ కార్పొరేషన్ 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీలో కార్పొరేటర్ కొలన్ మీనాసునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులు,తదితరులు పాల్గొన్నారు.

*చింతల్ డివిజన్ రోడామిస్త్రీనగర్‌లోని రోడ్డునంబర్–5లో సీనియర్ బీఆర్ఎస్ నేత,ఉద్యమకారుడు మహ్మద్ మక్సూద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమపథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.


జర్నలిస్ట్ కాలనీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


రోడామిస్త్రీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మక్సూద్ అలీ, బీఆర్ఎస్ కార్యకర్తలు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతులు


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన నియోజకవర్గ ప్రజలు

దుండిగల్, నవంబర్ 5 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజును ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు


బిజ్జిలి సాంబయ్యకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, నవంబర్ 5 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ, టీపీపీల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో వారంతా బీఆర్ఎస్‌లో చేరారు.


వెంకట్రామిరెడ్డినగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## ఐదేళ్ల చిన్నారికి అరుదైన ఆపరేషన్


ఎస్ఎల్‌జీ వైద్యశాలలో ఆపరేషన్ చేసిన చిన్నారితో డాక్టర్ పవన్‌కుమార్

దుండిగల్, నవంబర్ 5: బాచుపల్లి ఎస్ఎల్‌జీ వైద్యశాలలో ఐదేళ్ల చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స చేశారు. పంజాబ్‌కు చెందిన ఐదేళ్ల పాపకు హిమోగ్లోబిన్ స్థాయి తగ్గి, పదేపదే రక్తం ఎక్కించాల్సి వస్తుండటంతో ప్లేట్‌లెట్స్ , తెల్లరక్త కణాలు తగ్గడంతో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నది. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేకపోవడంతో చివరకు కుటుంబసభ్యులు బాచుపల్లిలోని ఎస్ఎల్‌జీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. చిన్నారికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు కాలేయానికి రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళం చుట్టూ ఏర్పడిన కొల్లేటరల్ రక్తనాళాలను డిస్ కనెక్ట్ చేసి, ప్లీహాన్ని పూర్తిగా తొలగించి స్ప్లీనెక్టమీ అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్స చేయించుకున్న వారు ప్రతి ఐదేళ్లకు ఒకసారి బూస్టర్ డోస్ తీసుకోవాలని డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు.

## సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి : కార్పొరేటర్లు

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 5: సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తామని వెంకటాపురం, అల్వాల్ కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటు వేయాలని వారు ప్రచారం చేశారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, మోసిన్, మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు


ఏకగ్రీవ తీర్మాన ప్రతిని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు అందజేస్తున్న కాలనీవాసులు

జీడిమెట్ల, నవంబర్ 5: గాజులరామారం డివిజన్ పరిధిలోని 10 కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ఆదివారం ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వారి నుంచి ఏకగ్రీవ తీర్మానాలను స్వీకరించారు. తీర్మానాలు చేసిన కాలనీల్లో ఒక్షిత్ ఎన్‌క్లేవ్, మెటుగానిగూడ శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్, ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, హెచ్ఎఎల్ కాలనీ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లారెడ్డినగర్ ఫేజ్–2 వెల్ఫేర్ అసోసియేషన్, ఐశ్వర్య ఎస్టేట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, ద్వారకానగర్ కాలనీ ఫేజ్–2 ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్, సంస్కృతి ఎవెన్యూస్, మల్లారెడ్డినగర్ ఫేజ్ –1, రాంకీ వన్ మార్వెల్ అపార్టుమెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేసి పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు పాల్గొన్నారు.


డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌ను కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్న రాంభద్ర ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ వాసులు

## బీఆర్ఎస్‌కు జై కొట్టిన రాంభద్ర ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ వాసులు

దుండిగల్, నవంబర్ 5 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లోని రాంభద్ర ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ వాసులు బీఆర్ఎస్ పార్టీకి జై కొట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఓట్లు వేసి గెలిపిస్తామని నిర్ణయించారు. ఆదివారం అపార్ట్‌మెంట్ వాసులు నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, సీనియర్ నాయకులు కొలన్ సునీల్‌రెడ్డిని కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు అపార్ట్‌మెంట్ వాసులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాంపేట్ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ కేఎం పాండు వర్ధంతి

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 : కుత్బుల్లాపూర్ రాజకీయ నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ కేఎం పాండు 5వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కుత్బుల్లాపూర్‌లోని చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కేఎం గౌరీశ్, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, కృష్ణమూర్తి, బలరాంరెడ్డి, సత్తిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ మాజీ చైర్మన్ కేఎం పాండు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు